# మనం


## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

సోమవారం | 15 |జూన్ | 2026 | పేజీలు: 12







## ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ



7 లో

- దర్శన టికెట్ల అమ్మకాలు నిలిపివేత
- సర్వదర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు
- భక్తులతో నేరుగా మాట్లాడిన ఈవో
- తాగునీరు, మజ్జిగ పంపిణీపై ప్రత్యేక దృష్టి









## మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు

# వక్ఫ్ బోర్డు భరోసా

-విజయవాడ, మనంబ్యూరో

పి.మీరాహుస్సేన్ ఖాన్

- మెనార్టీ విద్యార్థులకు రూ. 6 కోట్లతో అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య
- 250 మంది విద్యార్థులకు ప్రముఖ విద్యా సంస్థల్లో ప్రవేశాలు
- బాలికల ఎంపిక 41 శాతానికి చేరడం శుభపరిణామం
- మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్,ఉర్దూ అకాడమి శాఖల మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూఖ్

10 లో



వివరాలు లోపల పేజీలో...

## 'విజయవాడ విజయ్ మాల్యా

# కేశినేని నానీ కాదా?'

- మాజీ ఎంపీపై ఎంపీ కేశినేని చిన్ని ఘాటు విమర్శలు..
- రూ.120 కోట్ల రుణ వ్యవహారంపై సమాధానం చెప్పాలని డిమాండ్

## యోగా సాధనతో విద్యార్థుల

# సమగ్ర వికాసం

9 లో





- యోగా అభ్యాసంతో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం
- ఒత్తిడిని జయించి విజయాలను సొంతం చేసుకునేందుకు యోగా ఉత్తమ మార్గం
- ఘనంగా యోగాంధ్ర-2026 విద్యార్థుల థీమ్ యోగా కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

# పిజిఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి



▶▶ పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించండి

**గుంటూరు, జూన్ 14 : (మనంప్రతినిధి)**: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ కోరారు.అర్జీల పరిస్థితి తెలుసుకొనుటకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 1100 ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పి.జి.ఆర్.ఎస్ తో పాటు రెవెన్యూ క్లినిక్ లను నిర్వహిస్తున్నామని, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. మీకోసం వెబ్ సైట్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని చెప్పారు.

# ప్రత్యేక పారిశుద్ధ్యానికి ప్రణాళిక సిద్ధం



**గుంటూరు నగర పాలక సంస్థ జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి)**: సోమవారం నుండి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని ఖాళీ స్థలాల్లో ఆపరేషన్ స్వీప్ కార్యక్రమం క్రింద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుటకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని ఖాళీ స్థల యజమానులు వారి వారి స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెట్లను తొలగించి,వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు నిలువకుండా స్థలాల్లో మట్టితో మెరక పోయించాలని తెలియచేశారు. వర్షాలకు ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలిచినట్లైతే,సదరు ప్రాంతంలో దోమలు మరియు క్రిమి కీటకాలు పెరుగుటకు అవగాశం ఉన్నదని, వీటి వలన మలేరియా,డెంగు,చికున్ గున్యా వంటి వ్యాధులు ప్రబలి, ప్రజారోగ్యానికి భంగం కలిగే అవకాశం ఉందని తెలియచేశారు.కావున ఖాళీ స్థల యజమానులు వారి ఖాళీ స్థలాలను తప్పనిసరిగా శుభ్రం చేయించుకోవాలని తెలియచేశారు.ఖాళీ స్థల యజమానులు వారి స్థలాలను శుభ్రం చేయించుకొనని పక్షంలో, సదరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వారి స్థలాలను శుభ్రం చేయించి,దానికి అయిన ఖర్చును స్థల యజమానుల నుండి వసూలు చేయబడునని తెలియచేశారు.కావున ఖాళీ స్థల యజమానులు వారి స్థలాలను శుభ్రం చేయించుకొని నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు.

# ఉప్పలమ్మ తల్లి పూజా వేడుకలలో పాల్గొన్న తన్నీరు

**జగ్గయ్యపేట జూన్ 14 మనం న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆదివారం ఉప్పలమ్మ తల్లి పూజ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంలోని 24 వ వార్డు అధ్యక్షులు గుంజా రోశయ్య నివాసంలో ఉప్పలమ్మ తల్లి పూజా కార్యక్రమంలో తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. అలానే జగ్గయ్యపేట మండలం రామచంద్రుని పేట గ్రామ మాజీ సర్పంచ్ మద్దుల రామకృష్ణ నివాసంలో జరిగిన ఉప్పలమ్మ తల్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ ,రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరు రవి, మండల ఉపాధ్యక్షులు మెట్టు ఏడుకొండలు, మండల బిసి ,సోషల్ మీడియా విభాగాల అధ్యక్షులు గుడికందుల సత్యనారాయణ, పల్లెబోయిన ఉమారావు, మాజీ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 'యూరో-ఆంకాలజీ సింప్లిఫైడ్ - 2026' రాష్ట్రస్థాయి వైద్య సదస్సు




▶▶ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 200 మందికి పైగా యూరాలజిస్టుల భాగస్వామ్యం

▶▶ ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రాశయ క్యాన్సర్లకు ఆధునిక చికిత్సా విధానాలపై విస్తృత చర్చ

▶▶ ప్రశాంత్ హాస్పిటల్స్ నుంచి రోబోటిక్ రాడికల్ ప్రోస్టేటెక్టమీ, పార్టియల్ నెఫ్రెక్టమీ ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా యువ వైద్యులకు మార్గదర్శనం

▶▶ సోగస్-ఏపీ తొలి మిడ్టర్మ్ కాన్ఫరెన్స్కు విశేష స్పందన

**గాంధీనగర్ జూన్ 14 మనం న్యూస్**: యూరో-ఆంకాలజీ రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న విప్లవాత్మక వైద్య, సాంకేతిక పరిణామాలు క్యాన్సర్ చికిత్సల్లో నూతన మార్పులకు దారితీస్తున్నాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు. మూత్రపిండాలు, ప్రోస్టేట్, మూత్రాశయ క్యాన్సర్ల చికిత్సలో అత్యాధునిక వైద్య విధానాలు, రోబోటిక్ శస్త్రచికిత్సలు, ఆధారబద్ధమైన వైద్య నిర్ణయాలు, క్లిష్ట శస్త్రచికిత్సా నైపుణ్యాలపై వైద్యులకు సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో యూరో-ఆంకాలజీ సింప్లిఫైడ్ - 2026 పేరుతో రాష్ట్రస్థాయి శాస్త్రీయ సదస్సు ఆదివారం నగరంలోని నోవోటెల్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. సదస్సు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.వి. కృష్ణ కిషోర్ మాట్లాడుతూ విజయవాడ నగరం యూరాలజీ అకాడమిక్ కార్యక్రమాలకు ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. గతంలో నిర్వహించిన పలు రాష్ట్ర, జాతీయ స్థాయి సదస్సుల మాదిరిగానే ఈ కార్యక్రమం కూడా వైద్యులకు నూతన అవగాహన కల్పించే వేదికగా నిలిచిందన్నారు. వైద్యుల మధ్య జ్ఞాన మార్పిడి, శాస్త్రీయ చర్చలు, ఆధునిక వైద్య విధానాల పరిచయం ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వేగస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సైంటిఫిక్ కన్వీనర్ డాక్టర్ పి. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ యూరో-ఆంకాలజీ విభాగం యూరాలజీలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రత్యేక రంగమని తెలిపారు. ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రాశయ క్యాన్సర్ల నిర్వహణలో శాస్త్రీయ ఆధారాలతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం కీలకమని, అందుకు అనుగుణంగా వైద్యులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించేలా సదస్సును రూపొందించినట్లు చెప్పారు. కేస్-బేస్డ్ డిస్కషన్స్, క్లిష్ట శస్త్రచికిత్సల విశ్లేషణ, నిపుణులతో ప్రత్యక్ష పరస్పర చర్చలు సదస్సులో ప్రధాన ఆకర్షణగా నిలిచాయని వివరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె. ప్రియతమ్ మాట్లాడుతూ యూరాలజీ రంగంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితుల పరిష్కార మార్గాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా యువ యూరాలజిస్టులు, పీజీ విద్యార్థులకు శిక్షణాత్మక దృక్పథంతో రూపొందించిన అకడమిక్ సెషన్లు మంచి అవగాహన కల్పించాయని పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ ట్రెజరర్ డాక్టర్ కె. ధీరజ్ మాట్లాడుతూ ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రాశయ క్యాన్సర్ల చికిత్స కోసం తప్పనిసరిగా మహానగరాల్లోని ప్రత్యేక క్యాన్సర్ కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ప్రస్తుతం మారుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ఆసుపత్రుల్లో ప్రపంచస్థాయి యూరో-ఆంకాలజీ సేవలు, రోబోటిక్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. సదస్సులో ప్రధాన ఆకర్షణగా ప్రశాంత్ హాస్పిటల్ నుంచి రోబోటిక్ రాడికల్ ప్రోస్టేటెక్టమీ, రోబోటిక్ పార్టియల్ నెఫ్రెక్టమీ శస్త్రచికిత్సలను ప్రత్యక్ష ప్రసారం చేయడం వైద్యులను విశేషంగా ఆకట్టుకుందని పేర్కొన్నారు. పేట్రన్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వైద్య రంగంలో జరుగుతున్న వేగవంతమైన సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా వైద్యులు నిరంతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి శాస్త్రీయ సదస్సులు వైద్యులకు ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన పెంచడంలో కీలకంగా మారుతున్నాయని తెలిపారు. ఈ సదస్సులో సోగస్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు, సెక్రటరీ డాక్టర్ పి. భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ పి. వేద మూర్తి రెడ్డి, వేగస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి. రవిశంకర్, సెక్రటరీ డాక్టర్ జి. అజయ్ కుమార్, ట్రెజరర్ డాక్టర్ పి. సంపత్ కుమార్, అడ్వైజర్లు డాక్టర్ పి. సుధాకర్, డాక్టర్ సి.వి. సతీష్ కుమార్, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ డి. శ్రీధర్, డాక్టర్ ఎన్. హరిప్రసాద్, సైంటిఫిక్ కన్వీనర్ డాక్టర్ పి. శ్రీమన్నారాయణ, సైంటిఫిక్ కమిటీ సభ్యులు డాక్టర్ కె. భార్గవ్ రెడ్డి, డాక్టర్ వి. వెంకటేష్, డాక్టర్ టి. కృష్ణ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి తృప్తినిచ్చేది సేవే.. మానవ సేవే మాధవ సేవ

▶▶ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు పశ్చిమ జూన్ 14 (మనం ప్రతినిధి)**: మనిషి జీవితంలో ఎంత ఆస్తి సంపాదించినా, ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా నిజమైన తృప్తి మాత్రం సేవ ద్వారానే లభిస్తుందని, మానవ సేవే మాధవ సేవ అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని శుభం కన్వెన్షన్ హాల్, మస్తాన్ దర్గా ప్రక్కన గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కోవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ సభ్యులు సమాజానికి చేస్తున్న సేవలు అసాధారణమని కొనియాడారు. కుటుంబ సభ్యులు లేని అనాథ మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం వంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని పేర్కొన్నారు.గత ఏడాది కాలంగా కోవిడ్ ఫైటర్స్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను తాను పరిశీలిస్తున్నానని తెలిపారు.అంత్యక్రియల అనంతర కార్యక్రమాలు నిర్వహించేందుకు స్మశాన వాటికల సమీపంలో అవసరమైన సౌకర్యాలతో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసే అంశాన్ని మున్సిపల్ అధికారులతో చర్చిస్తున్నామని వెల్లడించారు. వివిధ కమ్యూనిటీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూడు ప్రాంతాల్లో ఇలాంటి సౌకర్యాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా కోవిడ్ ఫైటర్స్ సంస్థకు ప్రత్యేక వాహనం అవసరమని వారు కోరిన నేపథ్యంలో,దాతల సహకారంతో వచ్చే ఆరు నుంచి ఏడు నెలల్లో ప్రత్యేక వాహనం సమకూర్చేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇంటి గడప దాటి ఆత్మవిశ్వాసంతో ముందుకు రావడమే సాధికారతకు తొలి అడుగని అన్నారు.ప్రభుత్వాలు అవకాశాలు కల్పించినా, మహిళలు తమలోని భయాలు, సంకోచాలను అధిగమించి ముందుకు రావాలని సూచించారు.ఈ శిక్షణ పొందుతున్న మహిళలు ఇప్పటికే విజయానికి తొలి అడుగు వేశారని అభినందించారు.టైలరింగ్ అనేది కేవలం నాలుగు కుట్లు వేయడం మాత్రమే కాదని, వృత్తిలో నైపుణ్యం,నిబద్ధత, ప్రొఫెషనలిజం ఉండాలని సూచించారు.మారుతున్న ఫ్యాషన్ ట్రెండ్స్కు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, గుంటూరులోనే ఉత్తమ టైలర్లుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న కోవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ సభ్యులు మరియు సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

# నరేష్-కృష్ణవేణి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సామినేని విమల భాను



**జగ్గయ్యపేట జూన్ 14 మనం న్యూస్:** జగ్గయ్యపేట మండలంలోని తకెళ్ళపాడు గ్రామానికి చెందిన నరేష్-కృష్ణవేణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నరేష్ కృష్ణవేణి దంపతులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాసంలో సామినేని విమలభాను ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సామినేని విమలభాను, నరేష్-కృష్ణవేణి దంపతులను స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి కే ఎస్ రాష్ట్ర కార్యదర్శి అడపా రమణి పాల్గొని దంపతులను అభినందించారు.

# వైసిపి నేత పై చర్యలు తీసుకోవాలని జనసేన నేతల ఫిర్యాదు



**జగ్గయ్యపేట జూన్ 14 మనం న్యూస్:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వైసిపి నేతపై చర్యలు తీసుకోవాలంటూ జనసైనికులు జగ్గయ్య పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.జగ్గయ్యపేట పట్టణంలో ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన అసభ్యకర, అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ జనసేన పార్టీ నాయకులు జగ్గయ్యపేట పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశముందని పేర్కొన్నారు. సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు తులసి బ్రహ్మం, తిరుమలగిరి దేవస్థానం డైరెక్టర్ పొట్లకాయల నాగయ్య, షేక్ మోసిన్ అహ్మద్, గిరిజ రమణి, బండి నరేష్, షేక్ బాజీ, సాయి, మల్లికార్జున్, రాజు, యశ్వంత్, లింగాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి బాబా బృంద ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





## 110కుటుంబాలకు పైగా నిత్యవసరాలు పంపిణీ

**నందిగామ, జూన్, 14,(మనం న్యూస్):** ఓం శ్రీ సాయి రామ్ గ్రామసేవే రామ సేవ అన్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి సందేశానుసారం శ్రీ సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు నందిగామ శ్రీ సత్య సాయి సేవా సమితి ఆద్వర్యం లో పాత బైపాస్ రోడ్డులో గల జంగాల కాలనీ లో 20 కుటుంబాల వారికి డి వి ఆర్ కాలనీ లో యానాదుల బజార్ లో గల 88 కుటుంబాల వారికి ఈ రోజు ఉదయం గ్రామ సేవ లో భాగంగా ప్రతి కుటుంబానికి మూడు చీరెలు పురుషులకు పిల్లలకు బట్టలు ప్రతి కుటుంబానికి వంట పాత్రలు షుమారు 200 మందికి చెప్పులు పులిహోర కేసరి ప్రసాదం పిల్లలకు బిస్కట్ పాకెట్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా సేవాదళ్ సభ్యులు 20 మంది పురుష సేవాదళ్ సభ్యులు 10 మంది పాల్గొన్నారు డి వి ఆర్ కాలనీ లోస్థానిక పెద్ద కొమరిగిరి సత్యనారాయణ పురుష సేవాదళ్ కోఆర్డినేటర్ రవీంద్ర రాజు అమరయ్య , సాయి గురవయ్య , ప్రభాకరరావు రాజేశ్వరరావు , మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ సుశీల , పద్మజ, శ్రీదేవి, చంద్రిక సత్యప్రియ తేజోవతి తదితరులు పాల్గొన్నారు బి సి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు షేక్ ఖాజా, అల్లూరు శ్రీనివాసరావు లబ్ధి దారులను గుర్తించి శ్రీ సత్య సాయి సేవా సమితి నందిగామ వారు ఈ కార్యక్రమం ద్వారా ఈ సహాయం వారికి అందేట్లుగా చేశారు.నందిగామ కన్వీనర్ వాసుదేవరావు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.,





# అతిసార నివారణకు ఓఆర్ఎస్ ద్రావణమే ప్రాణాధారం

**డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖఅధికారి**



**గుంటూరు జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి):** అతిసార నివారణకు ఖ్ఖి ద్రావణమే ప్రాణాధారం,అన్న అంశం పై డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖఅధికారి మాట్లాడుతూ,భారతదేశంలో చంటి బిడ్డల్లో డయేరియా లేదా అతిసారం ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పరిణమించిందని,ప్రతి సంవత్సరం అతిసారం (డయేరియా )వల్ల ఐదు సంవత్సరాల పిల్లల్లో 4.3% మరణాలు సంభవిస్తున్నాయని, డయేరియా నివారణ ముందస్తు గుర్తింపు, ఓఆర్ఎస్ ద్రావణం మరియు జింక్ మాత్రల వినియోగం ద్వారా ఈ మరణాలను నిరోధించవచ్చని, అతిసార వ్యాధి నివారణలో భాగంగా దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం స్టాప్--- డయేరియా క్యాంపెయిన్ చేపట్టినదని తెలియజేసినారు.డయేరియా నివారణకు. --పరిశుభ్రత మరియు ఖ్ఖి పాకెట్స్ వినియోగం పై దృష్టి పెట్టుట అవసరమని, ఇందులో భాగంగా 01-06-2026 నుండి 15-06-2026 వరకు సన్నద్ధత దశ, మరియు 16-06-2026నుండి 31-07-2026వరకు కార్యా చరణ దశ గా ఈ కార్యక్రమం దేశావ్యాప్తం గా అమలుపరచబడుతుందని ₹సన్నద్ధత దశ₹లో భాగంగా ప్రణాళిక, శిక్షణ మరియు ఇతర లైన్(సహచర )డిపార్ట్మెంట్(శాఖల )లతో సహకారం మరియు ఓ ఆర్ ఎస్ పాకెట్లు మరియు జింక్ బిళ్ళల పంపిణీకి ప్రణాళిక తయారు చేసుకొనవలెనని, కార్యాచరణ దశలో భాగంగా చంటి బిడ్డలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించుట,రోటా వైరస్ వ్యాక్సిన్ అందజేయుట, చేతుల పరిశుభ్రత, రక్షిత తాగునీరు అందజేయుట మరియు ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ టాబ్లెట్లు అందజేయుట,ఇంకా ప్రధానంగా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మరియు అంగన్వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా ఓఆర్ఎస్ జింకు కార్నర్లు ఏర్పాటు చేయుట, తల్లితండ్రుల్లో మరియు పిల్లల్లో ఈ కార్యక్రమం పట్ల అవగాహనకార్యక్రమాలు,పాఠశాలల్లో నిర్వహించు పేరెంట్ ---టీచర్ మీటింగుల (ఖ్ఖీక )ను వేదికలుగా వినియోగించుకొనుట,అతి సార కేసులు ప్రబలకుండా ముందుగా ఇంటింటి సర్వేలెన్స్,సత్వర స్పందన మరియు అత్యవసర మందులు సమకూ ర్చుకొనుట ప్రధానంగా చేపట్టవలెనని,ఖ్ఖీ -- డయేరియా కాంపెయిన్ ప్రధానంగా లైన్ డిపార్ట్మెంట్లయిన,విద్య,మహిళా సంక్షేమం, జలవనరులు మరియు గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల సహకారం వల్ల విజయవంతంగా అమలుపరచబడు తుందని, ఇంతే కాకుండా ఆయా గ్రామాలలో డ్వాక్రా,స్వయం సహాయక బృందాలు, లోకల్ రేడియో,రేషన్ షాపుల వద్ద మరియు వీధి ప్రదర్శన ద్వారా సమాజంలో ఈ కార్యక్రమం పట్ల అవగాహన పెంచవలసిన అవసరం ఉన్నదని, ముఖ్యంగా ఈ కార్యక్రమంలో భాగంగా చంటి బిడ్డల్లో వచ్చే డయేరియా గుర్తింపు, ఓఆర్ఎస్ మరియు జింక్ టాబ్లెట్లు వినియోగం పట్ల ఏఎన్ఎం మరియు ఆశ లు సమాజంలో అవగాహన కలిగించవలె నని, గుంటూరు జిల్లాలో ఈ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విజయవంతం కొరకు వైద్య ఆరోగ్యశాఖ,మహిళా శిశు సంక్షేమం, పంచాయితీ రాజ్, విద్య, గ్రామీణ నీటి సరఫరా, పట్టణాభివృద్ధి శాఖ లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయవలసినవసరం ఉన్నదని, జిల్లావ్యాప్తంగా ఉన్న 1,45,000 మంది .ఐదు(0-5సం.) సంవత్సరంలోపలి చంటి బిడ్డలకు అందజేయుటకు 2,14, 630---ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు 1,07,450---- జింక్ టాబ్లెట్లు గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచబడిందని,అంతేకాకుండా అవసరమైన రిజర్వ్ స్టాకు ఆయా ఆరోగ్య కేంద్రాల్లో మరియు జిల్లా కేంద్రంలో పంపిణీ కొరకు సిద్ధంగా ఉంచబడినవని తెలియజేసినారు.

# ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**యువత మరింతగా రక్తదానానికి ముందుకు రావాలి - కర్లపాటి**



**జగ్గయ్యపేట, జూన్ 14: మనం న్యూస్:** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలువురు రక్తదాతలను ఘనంగా సత్కరించారు. నిస్వార్థంగా రక్తాన్ని అందిస్తూ ఎందరో ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతల సేవలను గుర్తిస్తూ, రెడ్ క్రాస్ ప్రతినిధులు నేరుగా పట్టణానికి చెందిన ప్రముఖ రక్తదాతలు కళ్యాణం కృష్ణారావు దంపతులను (21 సార్లు) అలాగే నన్నెబోయెన వీర శంకర్ దంపతులను (7 సార్లు) వారి నివాసాల వద్దే శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతలు చేసే రక్తదానం మరొకరికి పునర్జన్మను ఇస్తుందన్నారు. అత్యవసర సమయాల్లో ప్రాణాపాయంలో ఉన్న రోగులకు, గర్భిణీలకు మరియు బాధితులకు సమయానికి రక్తం అందడం ఎంతో కీలకమన్నారు . రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, కేవలం మానవత్వంతో చేసే రక్తదానం ద్వారానే ప్రాణాలు కాపాడగలమని పేర్కొన్నారు. నిస్వార్థంగా రక్తాన్ని అందిస్తున్న రక్తదాతలను గౌరవించుకోవడం సమాజ బాధ్యతని, భవిష్యత్తులో యువత మరింతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో జగ్గయ్యపేట రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ట్రెజరర్ మానేపల్లి నాగబ్రహ్మం, జగ్గయ్యపేట రెండవ వార్డు కౌన్సిలర్ కొలగాని రాము, కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి రాయపుడి వెంకటేశ్వరరావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పంచ భూతలని సంతృప్తి పరిచడమే దైవ యజ్ఞం

**వీరులపాడు జూన్ 14, మనం న్యూస్ః** వీరులపాడు మండలంలో గల జుజ్జురు గ్రామములో 12 రోజులపాటు దైవ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు పదండితులు ఎమ్. యజ్ఞనారాయణ వివరించిన్నారు విశ్వశక్తి పునరుద్ధరణ, ప్రకృతి సమతుల్యతను కాపాడడం వంటి ప్రధాన ఉద్దేశ్యాలుగా యజ్ఞ క్రతువుల సంకల్పం జరిగింది. భారతీయ సనాతన ధర్మం, సమస్త మానవాళి యొక్క శ్రేయస్సును కోరుకుంటుంది. దానికి మూలం వేదం, వేదం లో చెప్పబడిొదే యజ్ఞం. యజ్ఞం అనేప్పటికీ ఆంధ్ర రాష్ట్రంలో ప్రథమంగా గుర్తుకు వచ్చేది ఎన్టీఆర్ జిల్లా, జుజ్జూరు గ్రామం. గతంలో ఎన్నో యజ్ఞముల నిర్వాహణ కు నెలవైనది జుజ్జురు గ్రామం. ప్రస్తుతం ప్రథమ సహస్ర సర్వపృష్ఠ మహా అగ్ని చయన యజ్ఞం కు కేంద్ర బిందువు అవుతోంది. ది.18.06.2026 నుండి 29.062026 వరకూ దాదాపు 12 రోజులు పాటు జరిగే ఈ యజ్ఞం అత్యంత ప్రాచీన పవిత్ర వైదిక యజ్ఞ కర్మ. ఇది ప్రాథమికంగా సోమయాగం అనే యజ్ఞంలో భాగమైన ఒక దీర్ఘకాలిక ప్రక్రియ. అగ్నిచయన యజ్ఞం కోసం ప్రత్యేకంగా నిర్మించే వేదికే యజ్ఞవేది అంటారు. ఈ వేదిని ప్రత్యేకంగా మట్టి తో, వివిధ ఆకృతులతో తయారు చేసిన ఇటుకలతో (ఇష్టకలు) పేర్చి నిర్మిస్తారు. ఈ వేది సాధారణంగా రెక్కలు చాచిన గరుడ పక్షి (ఫాల్కన్ లేదా డేగ) ఆకారంలో ఉంటుంది.అత్యంత నియమ నిష్ఠలతో ఈ మహా అగ్ని చయన యజ్ఞ కర్మ చాలా క్లిష్టమైన, కఠినమైన నియమాలు కలిగి వేద పండితులు, రుత్వికులు పన్నెండు రోజులపాటు అత్యంత ప్రత్యేక వేదమంత్రాలు చదువుతూ హోమాలు నిర్వహిస్తారు. ఆధునిక కాలంలో ఎక్కువగా కేరళ, ఆంధ్ర మరియు తమిళనాడు లోని బ్రాహ్మణ కుటుంబాలు ఈ అగ్నిచేయిన సంప్రదాయాన్ని రక్షిస్తూ వస్తున్నాయి ప్రస్తుతం అలాంటి వైదిక సంప్రదాయానికి జుజ్జురు గ్రామం మరోసారి వేదిక అవుతుంది. సృష్టి సమతుల్యత కొరకు యజ్ఞాల ద్వారా వచ్చే పొగ, వాటిలో ఉపయోగించే హోమద్రవ్యాలు, మంత్రాల ద్వారా వచ్చే మంత్ర శక్తులు వాతావరణాన్ని పరిశుభ్రపరుస్తాయి. ప్రకృతి సమతుల్యత ను కాపాడి, వర్షాలు సమృద్ధిగా కురవడానికి యజ్ఞాలు దోహదపడతాయని వేదాలు చెబుతున్నాయి . యజ్ఞం ద్వారా దేవతలు తృప్తి చెంది, మానవాళికి సుభిక్షాన్ని , సకల సంపద లు కలుగుతాయని భగవద్గీత వివరిస్తుంది. యజ్ఞంలో ముఖ్య భూమిక నిర్వహించే అగ్ని, మానవులకు దేవతలకు మధ్య వారధి గా ఉంటాయనేది సృష్టి రహస్యం. ఇదం నమమ (ఇది నాది కాదు) అనే త్యాగ భావన ను యజ్ఞం నేర్పుతుంది. సమాజ శ్రేయస్సు కాంక్షిస్తూ తన వద్ద ఉన్న దాన్ని పంచుకోవడం యజ్ఞం ముఖ్య ఉద్దేశం . యజ్ఞో వై విష్ణు:.... అంటే యజ్ఞం సాక్షాత్తు విష్ణు స్వరూపం. హిందూ ధర్మంలో యజ్ఞం అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మికమైన, సనాతన ప్రక్రియ . పాశ్చాత్య ప్రభావంతో వైదిక ధర్మం కొంత అజ్ఞాతంలోకి వెళ్లినా సనాతన ధర్మ వైశిష్టం కారణంగా పునర్వైభవం సంతరించుకుంటుొదనేది వేద పండితుల ఉద్బోధ . సృష్టిలో ఒక్కో దానికి ఒక్కొక్క ప్రయోజనొ కలిగి ఉంటుంది. మొదటిగా సాధు స్వభావం ఉన్న వాటిని సృష్టించడం భగవత్ సంకల్పం. పరమాత్మ సృష్టి వల్ల (చాతుర్వర్ణం) నాలుగు వర్ణాలు, (కులాలు కాదు) ఉద్భవించాయి. సమాజ హితం కోసం ఈ వర్ణాలు సృష్టి పరిక్రమంలో దేవతలు,



మానవులు, రాక్షసులు, పశు పక్ష్యాదుల సృష్టి జరిగింది. దేవతలకు, మానవులు చేసే పూజలు ప్రసాదాల వల్ల ఒక ఎకో సిస్టం అభివృద్ధి చెందింది. సృష్టి క్రమంలో ముందుగా గాలి బుడగ ఏర్పడి, విశ్వం సృష్టి జరిగింది. ముందుగా దిక్కులు లేవు. జల సంప్రోక్షణ చేసే సందర్భంలో నీరు చల్లిన వైపు వున్న దిక్కును తూర్పుగా పరిగణించబడిొది.అదే ఆదిత్య సూర్యనారాయణ మూర్తి (సూర్య భగవానుడు) సృష్టి ప్రాథమికంగా జరిగింది. ఆ తర్వాత గాలి, నీరు, భూమి, ఆకాశం, నిప్పు (పంచభూతములు) ఏర్పడి సృష్టి క్రమం జరిగింది. అందువల్లనే ఈ ఐదు ద్వారానే సృష్టి, స్థితి, లయ నడుస్తోంది . పంచభూతాలను సంతృప్తి పరచడమే దైవ యజ్ఞం. పంచ భూతాలే, దేవతలుగా భావించి, వాటి పరిరక్షణ కొరకు చేసేదే దైవ యజ్ఞం. ఉత్తరాయణ కాలంలో శీతోష్ణస్థితి అనుకూలమైనది కావడం వల్ల ఈ యజ్ఞాలు ఎక్కువగా నిర్వహిస్తుంటారు. ఆపస్తంబ మహర్షి, ఆశ్వలాయన మహర్షి, కాత్యాయన, కశ్యప, భారద్వాజ వంటి ఋషులు వాటి ఫలితాలను క్రోడీకరించి, మనకు సూత్రాల ద్వారా అందించారు. యజ్ఞములు సోమసంస్తలు, మహా అగ్నిచయనాలు, కాఠకాలు లాంటి క్రతువులు నిర్దిష్ట రోజులలో దీక్షతో నిర్వహించబడుతుంటాయి . యజ్ఞాలకు కూడా అనేక రూపాంతరాలు ఆవిష్క ృతం అవుతాయి. తరతరాలుగా కొన్ని కుటుంబాలు కొనసాగిస్తున్న ఆ ధర్మాన్ని ముందుకు తీసుకు వెళుతూ సృష్టి ధర్మాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తున్నాయి. జుజ్జూరు లోని మద్దూరి వారి కుటుంబం తరతరాలుగా ఈ వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపును, వారి యొక్క త్యాగనిరతి కు ప్రజాదరణ ను పొందుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుత మహా అగ్ని చయన యజ్ఞమునకు కు కర్త గా శ్రీ మద్దూరి వేంకట పూర్ణ కుటుంబ యజ్ఞ నారాయణ సోమయాజులు , శ్రీమతి ఉమా మహేశ్వరీ దంపతులు నిర్వహిస్తున్నారు. గతంలో వీరు 8 కి పైగా యజ్ఞ యాగాదులు ఇదే గ్రామంలోను, పలు చోట్ల నిర్వహించిన అనుభవం ఉంది. కంప్యూటర్ రంగంలో సత్యం కంప్యూటర్స్, టెక్ మహింద్రా, వాల్యూలాబ్స్ లాంటి సంస్థలలో (ఉపాధ్యక్షుడు) ఉన్నత స్థాయి ని వదులు కొని సనాతన ధర్మ పరిరక్షణ కై జుజ్జూరు గ్రామంలో పలు వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వంశ పరంపర ను కొనసాగిస్తున్నారు. ఏ రోజు అయితే యజ్ఞ యాగాలు నిర్వహించకపోతే అప్పుడు కలియుగాంతం జరుగుతుందనేది పండితుల అభిభాషణ.ప్రస్తుతం యజ్ఞ యాగాలు జరుగుతున్న స్థలాలు కొద్దిగానే ఉన్నాయి. యజ్ఞములు జరుగుతున్న గ్రామాలు జుజ్జూరు, సాయిపురం, చినకంచి (నున్న దగ్గర) కోనసీమ ప్రాంతంలో కొన్ని అగ్రహాలు, పట్టిసీమలో కొనసాగుతున్నాయి . దేవతలు సంచరించిన ప్రదేశాలలో మాత్రమే, మరల మరల యజ్ఞ యాగాలు జరుగుతాయనేది వేదవాక్యం. అలాంటి పవిత్రమైన గ్రామాలలో జుజ్జూరు గ్రామం ఒకటి .

### యజ్ఞో వైభూవనస్య నాభి:....

మానవుడికి జఠరాగ్ని బొడ్డు (నాభి) దగ్గర నుండి జీవన క్రియ ప్రారంభమవుతుంది. .అలానే యజ్ఞ వేది యజ్ఞములకు నాభి లాంటిది. ఇక్కడ సమర్పించిన హవిస్సులు పచనమై , వాటి ఫలితాలు లేదా సారం ప్రపంచానికి అందుతాయి.

### పరమాత్మ ఒక్కడే, కాని రూపాలు అనేకం.

మహా అగ్ని చయనం కు ప్రధాన రూపం రుద్రుడు. పురాణాల ప్రకారం ప్రళయ కారకుడు రుద్రుడు. ఆయన్ని శాంతొప చేయడానికి చేసే యజ్ఞమే మహా అగ్ని చయనం .తద్వారా మానవాళి లో ఉన్న రాక్షస స్వభావం పోగొట్టి, దైవి స్వభావం గా మార్చి, మానసిక క్లేశం,పగ, ద్వేషం పోవడానికి ఈ చయనం ఉపకారిగా మారడం,...... భూ,జల, వాయు,కాలుష్యం లు చయనం వల్ల ఏర్పడే మంత్ర,ధూపం వల్ల వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని ఋషుల ఉద్బోధ.కావున ఇటువంటి యజ్ఞములలో పాల్గొని,ఇతోధికముగా సేవచేసుకుని తరిద్దాం, పర్యావరణాన్ని రక్షిద్దాం

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**ఐదుగురు అరెస్ట్..**

**పామర్రు, జూన్ 14(మనం న్యూస్ ):** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలోని ఒక పేకాట స్థావరంపై ఎస్సై కె శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 7,720 నగదుతో పాటు పేకముక్కలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూపామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, క్రికెట్ బెట్టింగ్, గంజాయి రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. పదేపదే నేరాలకు పాల్పడే వారిపై సస్పెక్ట్ షీట్లు తెరిచి



ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఇలాంటి అసాంఘిక పనులు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే మాధవిని టీడీపీ నాయకులు



**గుంటూరు పశ్చిమ జూన్ 14( మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గళ్ళా మాధవి,ని తెలుగు యువత నాయకులు కొణిదె మోహన్ గోపి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు.గత రెండేళ్లలో గుంటూరు వెస్ట్ నియోజకవర్గ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లిన ఆమె సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధించి, గుంటూరు వెస్ట్ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**వికాస్ హాస్పిటల్స్ సహకారంతో ప్రజలకు ఉచిత వైద్య సేవలు**



**గుంటూరు పశ్చిమ జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని,ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న సత్సంకల్పంతో ప్రతి వారం ఒక్కో డివిజన్లో మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం 19వ డివిజన్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో, శ్రీ భ్రమర ట్రస్ట్ సహకారంతో వికాస్ హాస్పిటల్స్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా శిబిరంలో వైద్య సేవలు పొందుతున్న ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని,వైద్యులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు సేకరించారు.ఈ మెగా వైద్య శిబిరంలో వందలాది మంది ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించు కున్నారు. ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ, వాస్కులర్ సర్జరీ, జనరల్ మెడిసిన్ తదితర విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి డివిజన్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 72 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని, వికాస్ హాస్పిటల్స్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోందన్నారు. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు,ల్యాబ్ టెస్టులు,మందులు అందించడం ద్వారా ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈరోజు నిర్వహించిన శిబిరంలో 250 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈసీజీ పరీక్షల్లో కొందరికి గుండె సంబంధిత సమస్యలు గుర్తించబడటంతో వారిని వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలని వైద్యులు సూచించినట్లు వెల్లడించారు. వాస్కులర్ సమస్యలతో బాధపడుతున్న కొందరిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించినట్లు వివరించారు. ఎల్ఓసీ , సీఎంఆర్ఎఫ్ద్వారా సహాయం అందించి తక్షణ చికిత్స కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు హామీ ఇచ్చారు.అలాగే వికాస్ హాస్పిటల్స్ యాజమాన్యంతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు, అవసరమైన వారికి సహకారం అందించేందుకు వారు కూడా ముందుకు వచ్చారని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగస్వాములై నిరంతరం సేవలందిస్తున్న వికాస్ హాస్పిటల్స్ యాజమాన్యానికి, వైద్య బృందానికి, భ్రమర ట్రస్ట్ ప్రతినిధులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబండి రామరాజు,షేక్ అబ్దుల్ రహీం, చంద్రగిరి బాబు,పరిమి రమేష్, పానాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## పెదకాకాని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులు,కేసు దర్యాప్తు పురోగతి,పోలీస్ స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ పెదకాకాని పోలీస్ స్టేషన్ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసు ఫైళ్లు,పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ పరిపాలనా వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ఆవరణ,పోలీస్ స్టేషన్ కార్యాలయ గదులు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా స్టేషన్ నిర్వహణ ఉండాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బందితో సమావేశమై శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ, నేరస్థులపై కఠిన చర్యలు, ప్రజలకు సత్వర న్యాయం అందించే అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ,ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా రౌడీషీటర్లు, గంజాయి, ఇతర నేరాల చరిత్ర కలిగిన నేరస్థులపై నిరంతర నిఘా ఉంచాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,రాత్రి గస్తీలు,వాహన తనిఖీలు మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ సందర్శనలో భాగంగా సిబ్బంది సంక్షేమం,విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ ,ఎస్బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్,పెదకాకాని సీఐ నారాయణ స్వామి , ఎస్ఐలు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ



**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూన్, 14,(మనం న్యూస్):** ఈ నెల 15వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## రత్నరాజుకి ఘన నివాళులు అర్పించిన గుంటూరు జిల్లా పోలీసులు



**గుంటూరు జూన్ 14( మనం న్యూస్ ప్రతినిధి):** నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై (1699) వాసిమళ్ళ రత్నరాజు, కొల్లూరు మండలం ఈపూర్ లంక గ్రామానికి చెందినవారు. ఆయన నిన్న రాత్రి ఆకస్మికంగా మృతి చెందడం పట్ల గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నగరంపాలెం సీఐ వై. సత్యనారాయణ,జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది ఆదివారం కేవీపీ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి,పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా,గౌరవ ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ తరపున అంత్యక్రియల నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.1,00,000/-(ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సీఐ వై. సత్యనారాయణ, చేతుల మీదుగా పోలీస్ అసోసియేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. పోలీస్ అధికారిక లాంఛనాలతో ఏఎస్సై వాసిమళ్ళ రత్నరాజు ,పార్థివ దేహానికి గౌరవ వందనం సమర్పించి, పోలీస్ శాఖ తరపున అంతిమ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నగరంపాలెం ఎస్హెచ్వో వై. సత్యనారాయణ,జిల్లా పోలీస్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మైలా సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ ఎం.లక్ష్మయ్య,స్టేషన్ రైటర్ జాన్ ఖాన్,నగరంపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్రిపుల్ ఐటీల్లో 63 సీట్లు..



**విద్యార్థులు, ఉపాధ్యాయులకు కలెక్టర్ డా. జి. లక్ష్మీశ. అభినందనలు.**

**విజయవాడ,జూన్,14,(మనం ప్రతినిధి):** ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 2026 మార్చిలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 63 మంది ట్రిపుల్ ఐటీలలో సీట్లు సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ట్రిపుల్ ఐటీలలో ప్రవేశాలు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందించారు. విద్యార్థుల ఈ విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో అత్యధికంగా జీడీఈటీ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల, పడమట నుండి 8 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కాగా, మైలవరం జడ్పీ గరల్స్ హై స్కూల్ నుండి 5 మంది విద్యార్థులు, ఏకేటీపీ మున్సిపల్ హై స్కూల్, సత్యనారాయణపురం నుండి 5 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలలో సీట్లు సాధించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## వికసిత భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి



**విజయవాడ, జూన్ 14 ( మనం న్యూస్ ):** దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్గా తీర్చిదిద్దే లక్ష్యంతో యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాజకీయాలు అధికార సాధనకే పరిమితం కాకుండా సమాజ సేవకు వేదిక కావాలని, యువత మంచి లక్ష్యాలతో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాలని సూచించారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా యువతులు రాజకీయాల్లోకి వచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు. యువతకు అవకాశాలు కల్పించడంలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఏ రంగంలోనైనా భయాన్ని వీడి కష్టపడే తత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి యువత గళమెత్తాలని, విపక్షాల దుష్ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టాలని అన్నారు. సమాజంలో గందరగోళం సృష్టించే శక్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్కు కేంద్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని మాధవ్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం వంద శాతం నిధులు అందిస్తున్న ఏకైక జాతీయ ప్రాజెక్టు ఇదేనని చెప్పారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందని, రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు రావడంతో పారిశ్రామికాభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. విశాఖపట్నంలో డేటా సెంటర్తో పాటు పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ వేదికపై ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్న ఆయన, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువమోర్చా కార్యకర్తలకు సూచించారు. సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించి ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. రాష్ట్ర తీర ప్రాంతంలో తాటి చెట్ల పెంపకానికి యువమోర్చా చేపట్టిన కార్యక్రమంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. సమావేశానికి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్రెడ్డి అధ్యక్షత వహించారు. యువమోర్చా బలోపేతానికి చేరికలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్రాజు, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్జీ, యువమోర్చా నాయకులు నాగోతు హరికృష్ణ, ఆదిత్య, మిట్టా వంశీకృష్ణ, అజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల వద్ద పడవలపై ప్రయాణాన్ని నిలిపివే యాలని ఆదేశించిన తాసిల్దార్



**జగ్గయ్యపేట జూన్ 14 మనం న్యూస్:** జగ్గయ్యపేట మండలం ముక్త్యాల నుంచి మాదిపాడు వైపు పడవల పై ప్రయాణాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. ఆదివారం ముత్యాల వద్ద అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. భద్రతా కారణాల దృష్ట్యా ముక్త్యాల నుంచి మాదిపాడు వైపు పడవలపై రాకపోకలను నిలిపివేయాలని ఆదేశించారు . ప్రభుత్వ అనుమతి లేకుండా పడవలు, బోట్లు నడిపేతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తాసిల్దార్ శిరీష హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్, రెవెన్యూ మండల పరిషత్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవం



**విజయవాడ,జూన్, 14,(మనం న్యూస్)ః** ఎన్టీఆర్ జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించినట్లు యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా వారి సౌజన్యంతో విజయవాడలోని రైల్వే ట్రైనింగ్ అకాడమీ నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని. ట్రైనింగ్ కోసం వచ్చిన యువకులు ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు. ప్రతి సంవత్సరం జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటారు. రక్తదానం ప్రాణదానంతో సమానం. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, కాన్పులు, మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల సమయంలో రక్తం అత్యవసరం. నిస్వార్థంగా రక్తాన్ని దానం చేసే వారిని గౌరవించడానికి మరియు ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ కొల్లేటి రమేష్, రైల్వే ట్రైనింగ్ అకాడమీ ప్రిన్సిపల్ శాంతారాం, ట్రైనర్లు యువజన సంక్షేమ శాఖ కార్యాలయ సూపర్డెంట్ శ్రీనివాసరావు సిబ్బంది ఇండియన్ రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మదన్మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి బీఎల్ఏల సమావేశం

**దుగ్గిరాల, జూన్ 14, మనం న్యూస్ః** మంగళగిరి నియోజకవర్గ దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుగ్గిరాల మండల అధ్యక్షుడు తాడిబోయిన శివ గోపయ్య పార్టీ ఆఫీస్ లో ఆదివారం సాయంత్రం దుగ్గిరాల మండల బూత్ లెవెల్ ఏజెంట్స్ (ఆఔఅ) ముఖ్య సమావేశం జరిగింది. నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి నాయకత్వంలో, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో మరియు పార్టీ బలోపేతంలో బూత్ లెవెల్ ఏజెంట్స్ (ఆఔఅ) పోషించాల్సిన పాత్ర అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో వారు చేయవలసిన పనులపై నాయకులు విస్తృతంగా దిశా నిర్దేశం చేశారు.

**ఆఔఅలు చేయవలసిన ముఖ్య పనులు:**



- ఓటర్ల జాబితా పరిశీలన: ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను నిరంతరం పరిశీలించాలి.- కొత్త ఓటర్ల నమోదు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి.- తప్పుల సవరణ: ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి, వాటి సవరణకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి ఉయ్యూరు రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈధులముడి డేవిడ్ రాజు మరియు దుగ్గిరాల మండల పరిధిలోని ఆఔఅలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, గ్రామా అధ్యక్షులు మరియు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్స్‌తో వేమారెడ్డి సమావేశం

**తాడేపల్లి, జూన్ 14, మనం న్యూస్.ః** కుంచనపల్లి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమర నాగయ్య కార్యాలయంలో ఆదివారం ఉదయం 11:00 గంటలకు మండల స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ (ఆఔఅ) ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి నాయకత్వంలో తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య గారి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు బూత్ లెవెల్ ఏజెంట్స్ (ఆఔఅ) ఎన్నికల ప్రక్రియలో మరియు పార్టీ బలోపేతంలో పోషించాల్సిన కీలక పాత్ర గురించి, వారు చేయవలసిన పనుల గురించి విస్తృతంగా వివరించారు.

**బూత్ లెవెల్ ఏజెంట్స్ (ఆఔఅ) చేయవలసిన ముఖ్య పనులు:**

- ఓటర్ల జాబితా పరిశీలన: ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను నిరంతరం



పరిశీలిస్తూ, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలి. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, గోల్ బాబు, దర్శి రమేష్, నాగ స్రవంతి, మరియు గ్రామ మండల నాయకులు గ్రావు పరిధిలోని (ఆఔఅ) నాయకులు, ప్రతినిధులు, వార్డ్ అధ్యక్షులు మరియు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

# కోగంటి ప్రసాద్ ను సత్కరిస్తున్న దానబోయిన, కళ్ళం



**తాడేపల్లి, జూన్ 14, మనం న్యూస్ః** రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కోగంటి ప్రసాదను ఆదివారం తాడేపల్లి బైపాస్ రోడ్ లోని వారి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్,రైతు నాయకులు కళ్ళం బాపిరెడ్డి, ఇతర నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దానబోయిన సుందరరావు యాదవ్,కళ్ళం బాపిరెడ్డి మాట్లాడుతూ కోగంటి ప్రసాద్ కు మంగళగిరి నియోజకవర్గ సాంస్కృత విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోందని కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పెట్టుబడిదారులకు ఆకర్షణీయ కేంద్రంగా మారుతోందని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రానికి పరిశ్రమలు వరుసగా వస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, డ్రైవర్ చిన్న, మున్నంగి సంజీవరెడ్డి,రామచంద్ర రెడ్డి, కొడాలి సత్యం, కొంగర కిషోర్, రవేంద్ర, బలవంత రాజు,ఆర్ యస్ ఆర్,కృష్ణ మోహన్, వెనిగండ్ల వెంకటేశ్వరరావు,యస్ సుబ్బారావు, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వోసీ చెక్కులు అందచేసిన వల్లభనేని

**తాడేపల్లి, జూన్ 14, మనం న్యూస్ః** అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్వోసీ చెక్కులను శనివారం స్థానిక టీడీపీ నాయకులతో కలసి టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అందచేశారు.తాడేపల్లి 16 వ వార్డ్ కి చెందిన ఎస్.కిరణ్ కి 1,53,683/- వేల రూపాయలు,ప్రసంగి లోకేష్‌కి 93,516/- వేల రూపాయలు ఎల్ఓసి చెక్కులను అందజేశారు.సీఎం సహాయనిధి చెక్కులను మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు,టీడీపీ సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డి, అద్దంకి మురళి, కొర్రపాటి విజయ్ కుమార్,పోతాబత్తిన శ్రీనివాసరావు,అమీర్,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత విద్యతోనే... ఉన్నత శిఖరాలకు

**-డాక్టర్ పలగాని శ్రీనివాసరావు**

**-అవగాహన సదస్సు కు విశేష స్పందన**

**తాడేపల్లి, జూన్ 14, మనం న్యూస్ః** విద్యార్దులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే అది ఉన్నత విద్యతోనే సాధ్యపడుతుందని డాక్టర్ పలగాని శ్రీనివాసరావు అన్నారు. తాడేపల్లి పట్టణంలోని గౌడ కల్యాణ మండపంలో ఆదివారం స్ఫూర్తి గ్లోబల్ ఆర్గనైజేషన్ అమెరికా,ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ ఫర్ గౌడ్స్(ఈ. సి.జి) ల సంయుక్త ఆధ్వర్యంలో ఉన్నత విద్యపై అవగాహన సదస్సు జరిగింది.ప్రభుత్వంలో ఉన్నత స్థాయి లో ఉండి ప్రజాసేవ చేస్తున్న,వివిధ శాఖల ఉన్నతాధికారులు, పలువురు పుర ప్రముఖులు,ఎడ్యుకేషన్ ట్రస్ట్ ల నిర్వాహకులను సదస్సుకు ఆహ్వానించి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ.. .విద్యార్థులు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని,తల్లిదండ్రులకు పేరు తేవడంతో పాటు, సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. సదస్సులో ముఖ్య అతిధిలుగా పాల్గొన్న కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ ఇ.వి నారాయణ,ఎపి గ్రామ,వార్డు సచివాలయాల డైరెక్టర్ ఎం.శివప్రసాద్,ఎపి టూరిజం కార్పొరేషన్ ఈ.డి ఎం.శేషగిరిరావు,ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ జె.డి సిహెచ్. కృష్ణ,బాపట్ల డిఎస్పీ సిహెచ్ చంద్రవౌళి,ఏపీ గౌడ సంఘం అధ్యక్షుడు వి.రాంగోపాల్, జి.ఓ.పి.ఏ తెలంగాణ అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్ లు సదస్సులో మెరిట్ సాధించిన విద్యార్థులను డాక్టర్ పలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సదస్సులో



నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షుడు వాకా మాధవరావు, నాయకులు కంచర్ల కాశయ్య,లచ్చి తులసి దాస్,వీరంకి రంగారావు, పలగాని నాగబాబు, ఎస్.రాజశేఖర్, ఆర్.రోహిణి, జె.శివశంకర్, యూ.శ్రీనివాస్, తాతాకోటయ్య, కె.బచ్చయ్య, కంచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సుజనా ఫౌండేషన్ వైద్య సేవలు అభినందనీయం



▸▸ **నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం గొప్ప విషయం**

▸▸ **ఎం.ఎస్. బేగ్జ**

**విజయవాడ పశ్చిమ జూన్ 14 ( మనం న్యూస్ ):** ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ఖరీదైనదిగా మారిన నేపథ్యంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, సుజనా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలు అభినందనీయమని కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ పేర్కొన్నారు. విజయవాడ హెచ్బీ కాలనీలో ఆదివారం నిర్వహించిన సుజనా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని ఎం.ఎస్. బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. శిబిరానికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ. సామాజిక బాధ్యతతో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎమ్మెల్యే సుజనా చౌదరి సేవాభావానికి నిదర్శనమన్నారు. డెంటల్, కంటి, ఆర్థోపెడిక్ పరీక్షలతో పాటు ఈసీజీ, ఎక్స్రే, 2డీ ఎకో వంటి సేవలను ఉచితంగా అందించడం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రజలకు చేరువవుతోందన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి వారాంతంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### 120 మందికి వైద్య సేవలు

ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, ఎక్స్రే తదితర పరీక్షలు నిర్వహించారు. జనరల్ మెడిసిన్, డెంటల్, నేత్ర విభాగాలకు చెందిన నిపుణుల వైద్య బృందం 120 మందికి వైద్య సేవలు అందించింది. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో ఆంధ్ర హాస్పిటల్కు చెందిన డాక్టర్ దిలీప్, శంకర నేత్రాలయానికి చెందిన డాక్టర్ వీర్ల అంకమ్మ, డాక్టర్ అశ్విత, సాంకేతిక సిబ్బంది, కూటమి నాయకులు, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పాల్గొని సేవలు అందించారు.

# టిఫిన్ బండి పంపిణీ చేసిన బొండా సిద్ధార్థ



**విజయవాడ, సెంట్రల్ జూన్ 14 ( మనం న్యూస్):** పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి అవకాశాలు దోహదపడతాయని తెలుగుదేశం పార్టీ నాయకుడు బొండా సిద్ధార్థ అన్నారు. సింగ్నగర్లోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుల కార్యాలయం వద్ద ఆదివారం 62వ డివిజన్ పాయకాపురానికి చెందిన ఎస్.కె. రజియా బేగంకు పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్నర్షిప్) పథకం ద్వారా టిఫిన్ బండిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా నిలదొక్కుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సంక్షేమ పథకాలతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని చెప్పారు. టిఫిన్ బండి ద్వారా రజియా బేగం కుటుంబానికి స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచనల మేరకు అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. టిఫిన్ బండి అందుకున్న రజియా బేగం ఆనందం వ్యక్తం చేస్తూ, ఉపాధి అవకాశాన్ని కల్పించిన బొండా ఉమామహేశ్వరరావు, బొండా సిద్ధార్థలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల పోటెత్తిన రద్దీ

▸▸ **దర్శన టికెట్ల అమ్మకాలు నిలిపివేత**

▸▸ **సర్వదర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు**

**విజయవాడ ఇంద్రకీలాద్రి జూన్ 14 (మనం న్యూస్):** అమావాస్య, సెలవు దినం కావడంతో ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే కొండపై, కొండకింద క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోవడంతో ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్ క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. ప్రధాన ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.

### తాగునీరు, మజ్జిగ పంపిణీపై ప్రత్యేక దృష్టి



ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు అందిస్తున్న ఉచిత మజ్జిగ, తాగునీటి సరఫరా, అన్నప్రసాద వితరణ కేంద్రాలను ఈవో తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

### భక్తులతో నేరుగా మాట్లాడిన ఈవో

క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులతో ఈవో శీనా నాయక్ నేరుగా మాట్లాడి దర్శన ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వైర్లెస్ సెట్ ద్వారా అధికారులకు, సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

### టికెట్ల అమ్మకాలకు తాత్కాలిక విరామం

కొండపై భక్తుల రద్దీ అంచనాలకు మించి పెరగడంతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు దర్శన టికెట్ల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. టికెట్లు లేని భక్తులకు సులభంగా అమ్మవారి దర్శనం కల్పించేలా క్యూ లైన్లను క్రమబద్ధీకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈవో సూచించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), సభ్యుడు రాఘవరాజు తదితరులు క్యూ లైన్ల నిర్వహణను పర్యవేక్షించారు.



# దళవాయి సుబ్బరామయ్య హైస్కూల్ పునర్నిర్మాణానికి చర్యలు

**ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం**

**ఎం.ఎస్. బేగ్**

విజయవాడ పశ్చిమ జూన్ 14 (మనం న్యూస్): గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ దశలోనే నిలిచిపోయిన కుమ్మరిపాలెంలోని దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (డీఎస్ఎంసీహెచ్) అభివృద్ధి బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ తెలిపారు. పాఠశాల పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆదివారం విద్యాధరపురంలోని పాఠశాల వద్ద పూర్వ విద్యార్థులు ఆయనకు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తాము చదువుకున్న పాఠశాల ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనం పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ, 'నాడు-నేడు' కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం పునాదుల నిర్మాణానికే పరిమితమైందని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. వినతిపత్రం స్వీకరించిన ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ.. విద్యాసంస్థల అభివృద్ధికి ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పాఠశాల సమస్యను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల పునర్నిర్మాణాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. దీంతో డీఎస్ఎంసీహెచ్ పూర్వ విద్యార్థులు, స్థానిక కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా గంగానమ్మ తల్లి 47వ సంబరాలు



**పటమటలంక గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

విజయవాడ తూర్పు, జూన్ 14 (మనం న్యూస్): పటమటలంక గ్రామదేవత గంగానమ్మ తల్లి 47వ సంబర మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గంగానమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా డప్పులు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. గంగానమ్మ సంబరాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే కాదని, సమాజంలో ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలిచే వేడుకలని అన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి పాల్గొనడం మన సంప్రదాయాల గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.గత 47 ఏళ్లుగా స్థానిక ప్రజలు ఏకమవనసుతో గంగానమ్మ తల్లిని ఆరాధించడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పిల్లలకు మంచి భవిష్యత్తు కలగాలని, ప్రాంతం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, టైలర్ శ్రీను, చిలకలపూడి లక్ష్మణ, గోపి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మహిళ సెంట్రల్ అధ్యక్షురాలిగా పైడి తులసి

**మహిళల అభ్యున్నతికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్దపీట**

**బొండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ సెంట్రల్ జూన్ 14 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళ కమిటీ నూతన అధ్యక్షురాలిగా మాజీ కార్పొరేటర్ పైడి తులసిని నియమించారు. ఆదివారం సింగ్నగర్లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ అనుబంధ విభాగాలను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు తెలిపారు. గతంలో తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన దాసరి ఉదయశ్రీకి రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించినట్లు చెప్పారు. పార్టీ విధానమైన 'ఒక వ్యక్తికి ఒకే పదవి' సూత్రంలో భాగంగా కొత్త అధ్యక్షురాలిని నియమించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కార్పొరేటర్గా, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని పైడి తులసిని అధ్యక్షురాలిగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. మహిళల సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మహిళా కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ నాయకత్వంపై నమ్మకంతో మహిళా నాయకులు ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో కమిటీ ప్రధాన కార్యదర్శిని కూడా నియమిస్తామని, పైడి తులసికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వీరమాచినేని లలిత, ఎరుబోతు శ్రావణి, మోదుగుల తిరుపతమ్మ, ఎస్కే గౌసియా, భాగ్యలక్ష్మి, బోను వెంకాయమ్మ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఓటరు ధ్రువీకరణ పారదర్శకంగా నిర్వహించాలి



**బూత్ ఇన్ఛార్జీలకు ఓటరు జాబితాలు పంపిణీ చేసిన బత్తుల కొండా**

విజయవాడ సెంట్రల్ జూన్ 14 (మనం న్యూస్): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు ధ్రువీకరణ ప్రక్రియను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని 62, 63వ డివిజన్ల క్లస్టర్ ఇన్ఛార్జి బత్తుల కొండ సూచించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు ఆదివారం పాయకాపురంలో బూత్ ఇన్ఛార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు సర్వే కార్యక్రమంపై అవగాహన కల్పించి, చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం డివిజన్ల వారీగా ఓటరు జాబితాలను బూత్ ఇన్ఛార్జీలకు అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల కొండా మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లే బూత్ లెవల్ అధికారులతో పాటు టీడీపీ బూత్ ఇన్ఛార్జీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు వివరాల ధ్రువీకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని కోరారు.ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో భీమన ఆంజనేయులు, రౌతు మంగరాజు, ఎస్.కె.ఎం. వలి, తాడిశెట్టి నాగలక్ష్మి, చిగుళ్ల దుర్గాప్రసాద్, ఈడ్పుగంటి కిషోర్, భవానీ శంకర్, మీరాబీ, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా గద్దె క్రాంతికుమార్

**సునీల్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం**

విజయవాడ తూర్పు జూన్ 14 (మనం న్యూస్): విజయవాడ తూర్పు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త మద్దాల సునీల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి టీడీపీ యువనేత గద్దె క్రాంతికుమార్ అండగా నిలిచారు. ఆదివారం ఆటోనగర్లోని సునీల్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా సునీల్ తల్లి మద్దాల విజయలలితకు తక్షణ సహాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ.. గుంటూరు జిల్లా మేడికొండూరు సమీపంలోని పాలవాగు అడ్డరోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సునీల్ మృతి చెందడం బాధాకరమన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తను కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. సునీల్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.

**సంతాపం తెలిపిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

సునీల్ మృతి పట్ల విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లెల లక్ష్మీనారాయణ, వడ్లపట్ల గోపాలకృష్ణ, జాస్తి సాంబశివరావు, కోనేరు రాజేష్, ఉప్పలపాటి దుర్గాప్రసాద్, నాదెళ్ల రాజేష్, కొర్రపాటి సురేంద్ర, జాస్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశం నాయకుడు మూల్పూరి వెంకటరత్నం అంతిమయాత్ర

హనుమాన్ జంక్షన్: జూన్ 14 ( మనం న్యూస్ ) : బాపులపాడు మండలం ఆరుగొలనుకు చెందిన తెదేపా సీనియర్ నేత, జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షుడు మూల్పూరి వెంకటరత్నం మునసబు గారి అంతిమయాత్ర ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కన్నుమూసిన ఆయనకు కడసారి వీడ్కోలు పలికేందుకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు వివిధ హోదాల్లో మూల్పూరి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన భౌతిక కాయం పై పసుపు జెండా కప్పి నివాళులు అర్పించారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్,పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్,దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, గన్నవరం మాజీ ఎమ్మెల్యే లు వల్లభనేని వంశీ మోహన్,దాసరి వెంకట బాలవర్ధనరావు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్,డాక్టర్ దుట్టా రామచంద్రరావు, చలమలశెట్టి రమేష్ బాబు,తుమ్మల బ్రహ్మాజీ, మూల్పూరి సాయి కళ్యాణి,దయాల రాజేశ్వరరావు,వేగిరెడ్డి పాపారావు,గుండపనేని ఉమాప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, అవిర్నేని శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.







# యోగా సాధనతో విద్యార్థుల సమగ్ర వికాసం

**యోగా అభ్యాసంతో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం**

**ఒత్తిడిని జయించి విజయాలను సొంతం చేసుకునేందుకు యోగా ఉత్తమ మార్గం**

**ఘనంగా యోగాంధ్ర-2026 విద్యార్థుల థీమ్ యోగా కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**










**(విజయవాడ,బ్యూరో)**: విద్యార్థులు నిత్యం యోగా అభ్యసించడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని.. యోగా కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసానికి కూడా ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా ఆదివారం విజయవాడ అర్బన్ పరిధిలోని బీఆర్టీఎస్ రోడ్డులో విద్యాశాఖ, వీఎంసీ ఆధ్వర్యంలో విద్యార్థుల థీమ్తో ప్రత్యేక యోగా అభ్యసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని 45 నిమిషాల పాటు కామన్ యోగా ప్రోటోకాల్ను అభ్యసించారు.కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని విద్యార్థులతో కలిసి యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న పోటీ ప్రపంచంలో ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను సాధించేందుకు యోగా ఒక ఉత్తమ సాధనమని పేర్కొన్నారు. విద్యార్థి దశలో యోగాను అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యాపరమైన ఒత్తిడి, పరీక్షల ఆందోళన, సాంకేతికత ప్రభావం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యోగా సాధన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందన్నారు. అలాగే యోగా మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను పెంపొందిస్తుందని.. క్రమశిక్షణ, ఆత్మనియంత్రణ, సానుకూల దృక్పథం వంటి లక్షణాలు అలవడటంతో పాటు శారీరకంగా దృఢంగా, మానసికంగా స్థిరంగా ఉండేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. పోటీ పరీక్షలలో విజయాన్ని అందుకోవడానికి అవసరమైన ఏకాగ్రత, సహనం, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చన్నారు.ప్రతిఒక్కరి జీవితంలో యోగాను భాగం చేయాలనే లక్ష్యంతో సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి యోగాంధ్ర కార్యక్రమాలను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, ఆలయాలు, పార్కులు, గ్రామాలు, వార్డులు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో నిరంతర యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.యోగాంధ్ర ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ యోగాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.డీఈవో చంద్రకళ మాట్లాడుతూ యోగా వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆరోగ్యం మరింత మెరుగవుతుందనీ, ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందనీ, రోగనిరోధక శక్తి పెరిగి మానసిక ఆరోగ్యానికి తోడ్పడుతుందనీ తెలియజేశారు, యోగాను ప్రతి ఒక్కరు జీవనశైలి లో ఒక భాగంగా చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్. రమేష్ బాబు, విజయవాడ డీవైఈవో డి.సాంబశివరావు, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, యువజన సంక్షేమ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, విజయవాడ అర్బన్ ,రూరల్ మండల విద్యాశాఖ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, మున్సిపల్ ఉపాధ్యాయులు, ఎన్సీసీ బృందం, వివిధ మునిసిపల్ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.











# మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు

# వక్ఫ్ బోర్డు భరోసా

**మైనార్టీ విద్యార్థులకు రూ. 6 కోట్లతో అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య.**

**250 మంది విద్యార్థులకు ప్రముఖ విద్యా సంస్థల్లో ప్రవేశాలు**

**బాలికల ఎంపిక 41 శాతానికి చేరడం శుభపరిణామం**

**మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్,ఉర్దూ అకాడమి శాఖల మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూఖ్**



**(విజయవాడ,మనం బ్యూరో)**ః రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రం లో తాలిమ్- ఏ - హునర్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తీర్ణులైన 250 మంది విద్యార్థులకు కాలేజ్ అలాట్మెంట్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్ మరియు ఉర్దూ అకాడమీ శాఖల మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూఖ్ హాజరై మాట్లాడుతూ.. . గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా కాలంలో ముస్లిం విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి చేరుకున్నారన్నారు. రాష్ట్ర రాష్ట్ర మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతి, విద్యా వికాసమే ధ్యేయంగా వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని, ఇవి మైనారిటీల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయన్నారు. పేదరికంలో ఉన్న మైనార్టీ ఆడపిల్లలు, విద్యార్థులు ఉన్నత చదువుల నుంచి స్కూల్ డ్రాపౌట్ కాకుండా ఉండేందుకు వక్ఫ్ బోర్డు తన సొంత వనరుల ద్వారా దాదాపు రూ. 5 కోట్ల ఖర్చుతో విద్యార్థులను చదివించేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. పదవ తరగతిలో 450 మార్కులకు తగ్గకుండా అర్హత సాధించిన విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఉచిత రెసిడెన్షియల్ విద్య కార్యక్రమాన్నిఅందిస్తున్నారన్నారు.గతంలో కర్నూలు, గుంటూరు, నిజామాబాద్లలో ప్రారంభమైన రెసిడెన్షియల్ (గురుకుల) పాఠశాలల స్ఫూర్తితో మరిన్ని విద్యా సంస్థలను బలోపేతం చేయనున్నామన్నారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు ఉన్న దాదాపు 11,000 ఎకరాల భూములను కాపాడుకుంటూ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లో ఉన్న విలువైన వక్ఫ్ ఆస్తులను వాణిజ్యపరంగా అభివృద్ధి చేసి బోర్డు ఆదాయాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఆక్రమణలకు గురైన మిగిలిన భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చట్టపరమైన చర్యలు వేగవంతం చేయనున్నామన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో ప్రవేశపెట్టిన ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాల తరహాలోనే, ప్రస్తుత ఐటీ యుగానికి అనుగుణంగా మైనారిటీ యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఐటీ శిక్షణ అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వనున్నామన్నారు. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా రంగానికి లభిస్తున్న మద్దతుతో డీఎస్సీ ద్వారా ఇప్పటికే ఎంతోమంది మైనారిటీ అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని గుర్తుచేశారు. వక్ఫ్ బోర్డు తీసుకున్న ఈ అద్భుతమైన నిర్ణయాలకు ప్రభుత్వం తరఫున, కలెక్టర్ల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. తాలీమ్-ఎ-హునర్ టెస్ట్ లో 250 మంది మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి, వారి చదువు కోసం దాదాపు ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 7,400 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6,605 మంది పిల్లల నుంచి ఈ విద్యార్థులను ఉచిత రెసిడెన్షియల్ విద్య కార్యక్రామానికి ఎంపిక చేశామన్నారు. ముస్లిం విద్యార్థులకు ఇళ్ల వద్ద సరైన వాతావరణం ఉండకపోవచ్చని, పోటీని తట్టుకునేలా తీర్చిదిద్దడానికి రెసిడెన్షియల్ విద్య ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కన్జర్వేటివ్ ఆలోచనల వల్ల ఆడపిల్లలను హాస్టల్స్కు పంపడానికి వెనుకాడుతుంటారని, వారిని ప్రోత్సహించడానికి 33 శాతం రిజర్వేషన్ కేటాయించగా, ఊహించని విధంగా 41శాతం మంది ఆడపిల్లలు దీనికి ఎంపికయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను విజయవాడలోని ప్రతిష్టాత్మకమైన చైతన్య గోశాల క్యాంపస్లో చేర్పించి, ఉన్నత విద్యను అందించబోతున్నట్లు చైర్మన్ ప్రకటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా, పేదరికం చదువుకు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ౖ4 (ౖఋఝాజీఛి ౖటజీర్ట్ఛ ౖ౹ాఇఝ్ఛా ౖట్టఛిటఝజిజీఇ) కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు ఎపి వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలియజేశారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... ముస్లిం సోదరులతో మా కుటుంబానికి దశాబ్దాలుగా ఉన్న వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసుకున్నారు. 'తల్లికి వందనం' ద్వారా ముస్లిం విద్యార్థులకు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికీ రూ.15,000 చొప్పున అందుతుందని, దీనివల్ల వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 7,400 దరఖాస్తుల నుంచి ఎంపికైన విద్యార్థులను వక్ఫ్ బోర్డ్ ఖర్చులతో రాష్ట్రంలోని ఉత్తమ కార్పొరేట్ కాలేజీలలో (ఐఐఖీ, మెడికల్ కోచింగ్) చేర్పించడాన్ని అభినందించారు. 'స్వర్ణాంధ్ర 2047' సాధనలో నేటి యువతదే కీలక పాత్రని, అఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక కోర్సులు చదివి ఇక్కడే ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. యువత ఉపాధి కోసం షాదీఖానాలలో 'స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు' ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షిస్తున్నారన్నారు.శాసన మండలి సభ్యులు జకియా ఖానమ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు ఎవ్వరూ చేయని విధంగా పేద ముస్లిం విద్యార్థుల కార్పొరేట్ చదువుల కోసం వక్ఫ్ బోర్డు చైర్మన్ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఎంపికైన 250 మంది విద్యార్థులు బాగా చదువుకుని, సమాజంలో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని, కమ్యూనిటీకి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. మైనార్టీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ... ముస్లిం విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వక్ఫ్ బోర్డు కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యతోనే కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.... ఏ కుటుంబంలో విద్యాధికులు ఉంటారో ఆ కుటుంబం అన్ని విధాలుగా ముందుకు వెళ్తుందని, నూరు శాతం అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల చిత్తశుద్ధి ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995 లో వేసిన విద్యా పునాదుల వల్లే నేడు రాష్ట్రంలో విద్యాధికులు పెరుగుతున్నారని, పిల్లలను బడికి పంపడంపై ఆయనకున్న గట్టి సంకల్పాన్ని గుర్తుచేశారు.శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ... ముస్లిం సమాజం సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి విద్యే ఏకైక మార్గమని, ఖురాన్ ఆదేశాల ప్రకారం విద్య అనేది నమాజ్ లాంటి ఒక తప్పనిసరి అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెచ్చిన 'ఉమ్మీద్ పోర్టల్' మరియు బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో 65 వేల ఎకరాల వక్ఫ్ ఆస్తులను కాపాడటం జరిగిందని చెప్పారు. ఈ మంచి విద్యా కార్యక్రమానికి తన వంతుగా లక్ష రూపాయల విరాళం ప్రకటిస్తూ, భవిష్యత్తులో మరింత సహాయం చేస్తానని హామీ చేశారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే మొదటిసారిగా వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని మైనారిటీ విద్యార్థుల ప్రయోజనాల కోసం కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. ప్రభుత్వ సహాయాన్ని గుర్తించి, విద్యార్థుల సంఖ్యను భవిష్యత్తులో 2,500 కి పెంచుకునేలా కమ్యూనిటీ నుండి మంచి స్పందన రావాలని కోరారు. విజయవాడ డీసీపీ షరీనా బేగం మాట్లాడుతూ... ముస్లిం మైనారిటీలలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని, ఖురాన్ అంటేనే 'చదవడం' అని అర్థం ఉన్నప్పుడు మనం చదువులో వెనుకబడటం ఆలోచించాల్సిన విషయమని ఆమె అన్నారు.పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ... ఏపీ వక్ఫ్ బోర్డ్' తాలిం - ఏ - హునర్ ప్రోగ్రాం కింద ఎంపికైన 250 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కమిషనర్ అభినందించారు. ఈ అడ్మిషన్ లెటర్ విద్యార్థుల జీవితాలను మార్చే ఒక 'పాస్పోర్ట్' లాంటిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ, ఏపీనూర్ భాషా/దూదేకుల సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ మరియు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీఎస్ ముఖ్తియార్, వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ బాషా, మాజీ ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్, ముత్తావలీలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# 'విజయవాడ విజయ్ మాల్యా కేశినేని నానీ కాదా?'



▶▶ మాజీ ఎంపీపై ఎంపీ కేశినేని చిన్ని ఘాటు విమర్శలు..

▶▶ రూ.120 కోట్ల రుణ వ్యవహారంపై సమాధానం చెప్పాలని డిమాండ్

విజయవాడ తూర్పు జూన్ 14( మనం న్యూస్)ః మాజీ ఎంపీ కేశినేని నానీపై విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత కొద్దిరోజులుగా తనపై, తన కుటుంబ సభ్యులపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారానికి స్పందిస్తూ ఆదివారం విజయవాడలోని తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పలు ఆరోపణలు చేశారు. బ్యాంకు రుణాలు, పన్నుల బకాయిలు, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం వంటి అంశాలపై నానీని లక్ష్యంగా చేసుకుని ప్రశ్నలు సంధించారు. రూ.120 కోట్ల బ్యాంకు రుణ వ్యవహారంపై మాజీ ఎంపీ సమాధానం చెప్పాలని చిన్ని డిమాండ్ చేశారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి తీసుకున్న రుణాల చెల్లింపుల విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. సాధారణ రుణగ్రహీతలపై చర్యలు తీసుకునే బ్యాంకులు, ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నా ఎందుకు మౌనం వహిస్తున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. నానీ నివసిస్తున్న ఇల్లు, ఆయన నిర్వహిస్తున్న హోటల్ కూడా బ్యాంకు తనఖాలో ఉన్న ఆస్తులేనని ఆరోపించారు.

### పన్నుల బకాయిలపై ప్రశ్నలు

జీఎస్టీతో పాటు ఇతర పన్నుల చెల్లింపుల అంశాన్ని ప్రస్తావించిన చిన్ని.. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలపై మాజీ ఎంపీ ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. ప్రజలకు నీతులు చెప్పే ముందు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల విషయంపై సమాధానం చెప్పాలని వ్యాఖ్యానించారు.

### 'ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు'

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడుల రాక, రాజధాని నిర్మాణం వంటి అంశాలపై ప్రజల్లో అపోహలు కలిగించేలా మాజీ ఎంపీ వ్యవహరిస్తున్నారని చిన్ని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఇతర టీడీపీ నాయకత్వంపై నిరంతరం విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే వైఎస్ఆర్సీపీ, ఆ పార్టీ నాయకత్వంపై మాత్రం మౌనం పాటిస్తున్నారని విమర్శించారు.

### మాట్లాడేది నానీ. మాట్లాడించేది వైసీపీ'

మాజీ ఎంపీ రాజకీయ వైఖరిపై కూడా చిన్ని విమర్శలు చేశారు. బయటకు స్వతంత్ర నాయకుడిలా కనిపిస్తున్నప్పటికీ, వైఎస్ఆర్సీపీ అజెండాను అమలు చేస్తున్నారని ఆరోపించారు. నానీని 'జగన్ రాజకీయ కోవర్ట్'గా అభివర్ణించారు.

### రాజకీయ అవకాశవాదం ఆరోపణ

ప్రజారాజ్యం పార్టీ కాలం నుంచి ఇప్పటివరకు నానీ రాజకీయ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయని చిన్ని వ్యాఖ్యానించారు. గతంలో ఉన్న పార్టీల నాయకత్వాన్ని పొగిడిన ఆయన, బయటకు వచ్చిన తర్వాత వారిపైనే విమర్శలు చేయడం కొత్త కాదన్నారు.

### ఆధారాలు చూపాలి'

తనపై వస్తున్న అవినీతి ఆరోపణలను పూర్తిగా ఖండించిన చిన్ని, తనపై ఆరోపణలు చేసే వారు ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. సోషల్ మీడియా పోస్టులు, నిరాధార ప్రచారాలతో కాకుండా సాక్ష్యాధారాలతో ముందుకు రావాలని అన్నారు. మీడియా సమావేశం చివర్లో మాజీ ఎంపీపై వ్యంగ్య వ్యాఖ్యలు చేసిన చిన్ని.. ''అసత్యాల నానీ.చెప్పేదంతా కహానీ'' అంటూ విమర్శించారు. మాజీ ఎంపీపై చేసిన వ్యాఖ్యలు విజయవాడ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

▶▶ వియంసి కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ పశ్చిమ జూన్ 14 ( మనం న్యూస్) నగర ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా నిర్వహించనున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. వీఎంసీ పరిధిలోని సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయంలో నేరుగా అందజేయవచ్చన్నారు. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కమిషనర్ కోరారు.

# లిక్విడ్ గాంజా తరలిస్తూ పట్టుబడిన బీటెక్ విద్యార్థి తో పాటు మరో ఇద్దరు స్నేహితులు

గుంటూరు జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి)ః లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు మీడియా ముఖంగా వివరాలు వెల్లడించిన ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్చార్జి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి.ఐపిడి కాలనీ సత్యసాయి ట్రస్టు వద్ద సాధారణ తనిఖీలు చేస్తుండగా మహీంద్రా ఖ్షిగ 500 వాహనంలో అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనపడ్డారు.వారిపై అనుమానం రావడంతో కారుని క్షుణ్ణంగా పరిశీలించగా సుమారు రెండు కిలోల గ్రాముల లిక్విడ్ గంజా లభించింది.ప్రథమ ముద్దాయి రామిశెట్టి మహావీర్ గంజాయి కి అలవాటు పడి ఒడిశా రాష్ట్రం నుంచి లిక్విడ్ గంజాయి కొనుగోలు చేసి గుంటూరు పరిసర ప్రాంతాల్లో వాటిని విక్రయిస్తున్నాడు. రామిశెట్టి మహావీరుతో పాటు అతను స్నేహితులు అబ్బు సాయి మణికంఠ తేజను, షేక్ రహంతుల్లా ను అరెస్ట్ చేయడం జరిగింది.రామిశెట్టి సాయి మంగళగిరిలో ఉన్న ప్రముఖ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు.వీరికి సహాయం చేస్తున్న మరో ఇద్దరి నిందితులు పరారీలో ఉన్నారు.వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తాం







# జూన్ 16న సముద్ర తాబేళ్ల సంరక్షణ దినం

## నాటి కూర్మావతార వైభవం – నేటి తాబేళ్ల దుర్భర జీవనం !



మన పురాణాల్లో ఓ ప్రధాన ఘట్టం ఋకూర్మావతారం'. మహావిష్ణువు తాబేలుగా అవతరించి మంధర పర్వతాన్ని తన మోపుపై నిలబెట్టుకున్న అపూర్వ ఘట్టం. సముద్ర మధనం గురించి మనందరికీ తెలిసినదే. ఐతే అంతటి వైభవం సంపాదించుకున్న తాబేళ్ల జాతి నేడు సముద్రంలో దుర్భర జీవనం గడుపుతున్నాయి. కాలచక్ర మహా ప్రవాహంలో ఎదురొడ్డి నాటి నుంచి నేటికీ సముద్రజలాల్లో ప్రయాణం సాగిస్తూనే ఉన్న విశిష్ట జాతి తాబేళ్లు. కానీ అవి అంతరించిపోతాయేమో అన్న దిగులు పర్యావరణ ప్రియులను కలవరపరుస్తున్నది. ఇప్పుడు మనం చూస్తున్న తాబేళ్ల పూర్వీకులు పెర్మియన్ యుగం నుంచి అంటే 26 కోట్ల సంవత్సరాల నుంచీ సముద్ర జలాల్లో తిరగాడుతున్నాయి. ఈ జాతి తన మహా ప్రయాణంలో ఎన్నో అగ్నిపర్వతాల పేలుళ్లను చూసింది. గ్రహశకలాలు భూమిని ఢీకొనడమూ చూశాయి. ఆ మాటకొస్తే డైనోసార్ల పుట్టుక, గిట్టుక వాటికి తెలుసు. ఎన్నో ప్రళయాలను చూస్తూ మౌనంగా సముద్రజలాల్లో ఈదుకుంటూ కాలప్రవాహంలో సాగిపోతున్న జాతి ఇది. ఎన్నో అడ్డంకులను ఎదుర్కున్న తాబేళ్ల జాతి ప్రస్తుతం మానవుడు సృష్టించిన విపత్కర పరిస్థితులకు తట్టుకోలేక చనిపోతున్నాయి. మానవ తప్పిదాల కారణంగా ప్లాస్టిక్ వ్యర్థాలు లక్షల టన్నుల్లో సముద్ర జలాల్లో కలిసిపోతున్నాయి. ఈ జాతి మనుగడ కష్టాల్లో పడింది. ఫలితంగా అవి లోపలకు పోయి జీర్ణకోశ వ్యాధులకు కారణమవుతాయి. అంతే కాదు, కడుపు ఉబ్బరం మవుతుంది. దీంతో ఆహారం తినాలని అనిపించదు. చివరకు ఆకలితో తాబేళ్లు చనిపోతున్నాయి. ఇలా ఏటా లక్షలాది తాబేళ్ల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకు వస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయి. మన దేశంలో హిందూ పురాణాల ప్రకారం తాబేళ్ల జాతికి ప్రత్యేక స్థానం ఉంది. వాటిని కూర్మావతార స్వరూపాలుగా భావిస్తాము. మహా విష్ణువే కూర్మ రూపంలో సాగర మధనానికి సాయిపడినట్లు పురాణాలు చెబుతున్నాయి. పర్యావరణ పరంగా చూసినా యుగయుగాలుగా సజీవ యాత్ర సాగిస్తున్న తాబేళ్లను మనం రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన దేశంలో సముద్ర తీరం చాలానే ఉంది. బీచ్ ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసే పని మరింత ముమ్మరం చేయాలి. అలాగే చేపలు పట్టడానికి ఉపయోగించే ప్లాస్టిక్ వలల వ్యర్థాలను సముద్రంలో కలవకుండా జాగ్రత్త పడాలి. కాలువలు, నదులు ..ఇవన్నీ చివరకు సముద్రంలోనే కలుస్తాయి. కనుక అన్ని రకాల జల ప్రవాహాల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే పని మరింత వేగవంతం కావాలి. అప్పుడే కూర్మావతారం తో మొదలైన తాబేళ్ల మహా జీవనయానం మరింత ఆనందదాయకమవుతుంది. ఋప్రపంచ సముద్ర తాబేళ్ల సంరక్షణ దినం' రోజున మనమంతా ప్రతిజ్ఞ చేద్దాం.



- తుర్లపాటి నాగభూషణ రావు
(రచయిత పర్యావరణ వేత్త ,సీనియర్ జర్నలిస్ట్)
సెల్ నెంబర్ : 9885292208 (వాట్సప్)

# సర్ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమర్థవంతంగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు పశ్చిమ జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సర్ ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సమర్థవంతంగా పూర్తి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.ఆదివారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయం (అరండల్పేట)లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అవగాహన సదస్సు మరియు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జీలు,బిఎల్ఏ లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.సర్ అనేది ఓటరు జాబితాలను ప్రక్షాళన చేసి, అర్హులైన నిజమైన ఓటర్లను గుర్తించే అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఒక ప్రాంతంలో నివసించే అర్హులైన పౌరులకే ఓటు హక్కు ఉండేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.2002లో చేపట్టిన సమగ్ర ఓటరు సర్వే తర్వాత అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం, మరికొందరు కొత్తగా చేరడం, మరణాలు,వివాహాల కారణంగా చిరునామాలు మారడం వంటి పరిణామాల నేపథ్యంలో ఓటరు జాబితాలను నవీకరించడం అవసరమైందన్నారు.నిజమైన ఓటర్లను గుర్తించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సర్ ఉపయోగపడుతుందని చెప్పారు.నిజాయితీగా ప్రజల మద్దతు ఉన్న నాయకత్వానికి ఈ ప్రక్రియపై ఎలాంటి భయం అవసరం లేదని,ప్రజల విశ్వాసంతో పనిచేసే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు పార్టీ పట్ల ఎంత నిబద్ధతతో పనిచేశారో,అదే స్థాయిలో ఈ ప్రక్రియ పట్ల కూడా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ప్రతి బూత్ ఇంచార్జి తమ పరిధిలోని ప్రతి ఓటరును గుర్తించి,నిబంధనల ప్రకారం వివరాలను నమోదు చేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే తెలిపారు.సాంకేతిక అంశాలపై ఎవరికి ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత నాయకులు, పార్టీ కార్యాలయం లేదా సాంకేతిక బృందాన్ని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఎలాంటి మాల్ప్రాక్టీస్లకు తావు ఇవ్వకూడదని, ఇతర పార్టీలు చేసే ప్రతి చర్యపై అప్రమత్తంగా ఉండటంతో పాటు,పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ఐదు రోజుల తర్వాత మరో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి,ఫీల్డ్లో ఎదురైన సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు సూచిస్తామని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి బి ఎల్ ఏ. పనితీరుపై పూర్తి స్థాయి మానిటరింగ్ ఉంటుందని, అందరూ తమ సామర్థ్యానికి అనుగుణంగా ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.‘ఖిఇఖ ప్రక్రియ తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమైన అంశం. కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి‘అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, తాళ్ళ వెంకటేష్, గవిని సతీష్ మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారము నిర్వహించు ప్రతి ఒక్క షాపు యజమాని డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారము నిర్వహించు ప్రతి ఒక్క షాపు యజమాని డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారము చేయు ప్రతి ఒక్క షాపు యజమాని నగర పాలక సంస్థ చట్టము సెక్షన్ 521 ప్రకారం విధిగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు కలిగియుండాలని, గతంలో లైసెన్సు పొంది ప్రస్తుతం వ్యాపారము నిర్వహించుచున్న వారు 2026-27 సంవత్సరానికి సంబంధించి లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవాలని తెలియచేశారు.అలాగే నూతనంగా వ్యాపారము ప్రారంభించిన వారు మరియు వ్యాపారము చేయుచు లైసెన్స్ లేని వారు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొందుటకు మీ ఏరియాలోని శానిటరీ సెక్రటరీ, ఇన్స్పెక్టర్ లేదా సచివాలయ కార్యాలయంలో సంప్రదించి లైసెన్స్ పొందాలని తెలియచేశారు.నగర పరిధిలో వ్యాపారము నిర్వహించు వారికి తప్పనిసరిగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఉండాలని, లైసెన్స్ లేకుండా వ్యాపారము నిర్వహించుచు ఉంటారో అటువంటి వారి షాపులను నగర పాలక సంస్థ చట్టము సెక్షన్ 521 ప్రకారం నోటీసులు జారీ చేసి,సెక్షన్ 622(4) ల ప్రకారం సదరు షాపులను సీలు వేయుట జరుగుతుందని తెలియచేశారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సహకరించండి



**గుంటూరు నగర పాలక సంస్థ జూన్ 14 (మనం న్యూస్ ప్రతినిధి)**దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఖిఐఖ) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఈఆర్వో, నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు.ఈ నెల 15వ తేదీ నుంచి బీఎల్వోలు ఇంటింటికి వస్తారు.ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారు.ఫారాలను పూర్తి చేసి అవసరమైన పత్రాలతో బీఎల్వోకు అందజేయాలి.ఓటరు గుర్తింపు కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలి.2002 ఓటరు జాబితా వివరాలు, తల్లిదండ్రులు/తాతలు-అమ్మమ్మలు/నానమ్మల ఓటరు వివరాలు అందుబాటులో ఉంటే ప్రక్రియ సులభం అవుతుంది.పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ బీఎల్వోలకు సహకరించండి.

## ఢిల్లీలో పవన్ కళ్యాణ్ కు నేతలతో కలిసి స్వాగతం పలికిన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 14 మనం న్యూస్ ః** సేన ప్రస్థానం కార్యక్రమం లో భాగంగా ఢిల్లీ చేరుకున్న పవన్ కళ్యాణ్ కు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తో సహా నేతలు ఘన స్వాగతం పలికారు.సోమవారం నిర్వహించే సేన ప్రస్థానం దేశ సమగ్రత కోసం కార్యక్రమంలో పాల్గొనేందుకు జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ బస చేసిన హోటల్ వద్ద ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, జనసేన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.